# India-Oman Strategic Consultative Group (IOSCG) Meeting

January 14, 2021

# భారత్-ఒమన్ వ్యూహాత్మక సంప్రదింపుల బృందం (ఐఓఎస్‌సీజీ) భేటీ

జనవరి 14, 2021

భారత్-ఒమన్ వ్యూహాత్మక సంప్రదింపుల బృందం (ఐఓఎస్‌సీజీ) సమావేశం న్యూఢిల్లీలో నేడు భౌతికంగా జరిగింది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) శ్రీ సంజీవ్ భట్టాచార్య నేతృత్వం వహించగా, ఒమన్ ప్రతినిధి బృందానికి విదేశాంగ శాఖలోని దౌత్య వ్యవహారాల అండర్ సెక్రటరీ గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ అలీ అల్-హార్థీ సారథ్యం వహించారు. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తర్వాత ఒమన్ నుంచి భారత్‌కు ఒక ఉన్నత స్థాయి బృందం జరిపిన మొట్టమొదటి అధికారిక పర్యటన ఇది.

కోవిడ్-19 మహమ్మారి సమయంలోనూ ఇరు పక్షాలూ సన్నిహితంగా మెలగడం మరియు తమ వ్యూహాత్మక సంబంధాలను మరింత పెంపొందించుకోవడంలో స్థిరమైన పురోగతి పట్ల ఇరు పక్షాలు సంతృప్తిని వ్యక్తం చేశాయి. మహమ్మారి సందర్భంగా ఒమన్‌లోని గణనీయమైన సంఖ్యలో ఉన్న భారతీయుల సంక్షేమం కోసం అద్భుతమైన శ్రద్ధ తీసుకున్నందుకు గాను ఒమన్ పక్షానికి సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) ధన్యవాదాలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఎయిర్ బబుల్ ఒప్పందం కార్యకలాపాలు సజావుగా జరుగుతుండటం పట్ల కూడా ఇరు పక్షాలు సంతోషం వ్యక్తం చేశాయి. మహమ్మారి సమయంలో ఒమన్‌కు భారత్ ఆహారం మరియు ఔషధాలను సరఫరా చేయడాన్ని ఒమన్ పక్షం కొనియాడింది. కోవిడ్-19 వ్యాక్సిన్‌లకు సంబంధించి ఒమన్ అవసరాలను తీర్చడంలో తగిన సహాయం అందించేందుకు భారత్ భరోసా ఇచ్చింది.

ఈ ఐఓఎస్‌సీజీ భేటీ సందర్భంగా రాజకీయ, ఇంధన, వాణిజ్య, పెట్టుబడులు, రక్షణ, భద్రత, అంతరిక్షం, మైనింగ్, శాస్త్ర-సాంకేతిక, సాంస్కృతిక మరియు దౌత్య పరమైన రంగాలు సహా భారత్-ఒమన్ మధ్య నెలకొన్న మొత్తం సంబంధాన్నింటినీ ఇరు పక్షాలు సమీక్షించాయి. భవిష్యత్తు సంబంధాలను దృష్టిలోపెట్టుకొని ఈ రంగాల్లో వివిధ ఒప్పందాలు మరియు ఎంఓయూలను కుదుర్చుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. కోవిడ్-19 తదనంతరం తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొన్న తర్వాత వాణిజ్యం మరియు పెట్టుబడులు మళ్లీ పుంజుకుంటాయని ఎదురుచూస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వైద్యం మరియు ఆహార భద్రత రంగాల్లో కూడా సహకారాన్ని మరింత పెంచుకునే విషయంపై వారు చర్చించారు. పరస్పరం ప్రయోజనం కలిగిన ప్రాంతీయ పరిణామాలు అదేవిధంగా ప్రపంచ అంశాలపై కూడా ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి.

విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ నేడు ఒమన్ అండర్ సెక్రటీరీకి స్వాగతం పలికారు. గౌరవనీయ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్ అధికారం చేపట్టి తొలి వార్షికోత్సవం సందర్భంగా ఒమన్ పక్షాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి అభినందించారు. గౌరవనీయ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్‌ను భారత్ సందర్శించాల్సిందిగా ప్రధాన మంత్రి ఆహ్వానాన్ని ఆయన పునరుద్ఘాటించారు. వివిధ రంగాల్లో భారత్-ఒమన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడాన్ని కొనసాగించేందుకు ఎదురుచూస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

సుష్మా స్వరాజ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫారిన్ సర్వీస్‌ను షేక్ ఖలీఫా రేపు సందర్శించనున్నారు.

**న్యూఢిల్లీ**

**జనవరి 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.